జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :162 | పేజీలు 8 | వెల : 5 | ఫిబ్రవరి 26 బుధవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.


పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

అమరావతి: ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటీన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

**వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం**

**సకాలంలో పెన్షన్లు, జీతాలు చెల్లిస్తున్నాం**

**త్వరలోనే డిఎస్సీ కూడా నిర్వహిస్తాం**

**గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో సిఎం చంద్రబాబు**

**ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు.**

# వైసిపి పాలనలో సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్

గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసిపి రచ్చ

ఐదేళ్లు ఎలాంటి ఇబ్బందులు పడ్డామో చూశాం

అన్నివర్గాలను వేధించిన తీరు ప్రజలంతా చూశారు

అసెంబ్లీలో అల్లరి చేస్తే కేసులుండవనే ధీమాతో ఇలా చేస్తారా

కూటమి ప్రజల కోసం ఏర్పడింది...ప్రజల కోసమే పనిచేస్తుంది

గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు



2లో..

# మండలిలో వైసిపి ,టిడిపిల మధ్య మాటల యుద్ధం

గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో వైకాపా విమర్శలు తిప్పికొట్టిన మంత్రి లోకేశ్



2లో..



శ్రీశైల దేవస్థానం
శ్రీశైలం

SRISAILA DEVASTHANAM

మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు

ముఖ్య కార్యక్రమాలు

**26-02-2025 మహాశివరాత్రి**
సాయంత్రం 5:30 గం.లకు ప్రభోత్సవం
రాత్రి 7:00 గం.లకు నందివాహన సేవ
రాత్రి 10:00 గం.ల నుండి శ్రీ స్వామి వారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ, రుద్రాభిషేకం, పాగాలంకరణ
రాత్రి 12:00 గం.లకు శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణమహోత్సవం

**27-02-2025**
సాయంకాలం 5:00 గం.లకు రథోత్సవం
రాత్రి 8:00 గం.లకు తెప్పోత్సవం

**28-02-2025**
ఉదయం గం. 8.10 లకు పూర్ణాహుతి, కలశోద్వాసన, అవభృథం, వసంతోత్సవం, త్రిశూలస్నానం
సాయంత్రం గం. 6.00 లకు సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ
రాత్రి గం. 7:30 లకు ధ్వజావరోహణ

**01-03-2025**
రాత్రి గం. 7:30 లకు అశ్వవాహన సేవ
రాత్రి గం. 8:30 లకు పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ

యం. శ్రీనివాస రావు
కార్యనిర్వహణాధికారి



శ్రీ మహానందీశ్వరస్వామి వారి దేవస్థానము
మహానంది, నంద్యాల జిల్లా
2025 మహా శివరాత్రి బ్రహ్మోత్సవముల ఆహ్వానము



2025-మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవములు
తేది: 24.02.2025 నుండి 01.03.2025 వరకు అత్యంత వైభవముగా జరుగును.

కార్యక్రమము వివరములు

| తేది: & వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| 24-02-2025 సోమ వారం | | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 25-02-2025 మంగళ వారము | సూర్యప్రభ వాహన సేవ | | సింహ వాహన సేవ |
| 26-02-2025 బుధ వారము | రావణ వాహన సేవ | | నంది వాహన సేవ |
| మహాశివరాత్రి : | రాత్రి గం.10:00ల నుండి లింగోద్భవ కాల మహారుద్రాభిషేకము<br>రాత్రి గం.3:00ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము | | |
| 27-02-2025 గురు వారం | శేష వాహన సేవ | | పుష్ప పల్లకి సేవ |
| 28-02-2025 శుక్ర వారం | అశ్వ వాహన సేవ | రథోత్సవము | పుష్పశయనోత్సవము |
| 01-03-2025 శని వారం | మహాపూర్ణాహుతి & నాగబలి పూజ | త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం | తెప్పోత్సవం |

కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహ్మోత్సవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకుగాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/-
మహారాజ పోషకులు రూ.51,116/-,
రాజ పోషకులు రూ.25,116/-, పోషకులు రూ.5.116/-
విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.



ఎన్. శ్రీనివాస రెడ్డి, కార్యనిర్వహణాధికారి

ఉదయం న్యూస్

# వైసిపి పాలనలో సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్

**అమరావతి**:వైసీపీ పాలనలో ఏపీ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే పాలసీ టెర్రరిజం గుర్తుకు వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం జరిగేటప్పుడు డిగ్నిటీని మెయింటెయిన్ చేయాలని రూల్ బుక్‌లో కూడా రాసి ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు.అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరపున, వ్యక్తిగతంగా తన తరపున ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఇలాంటి సెషన్‌లు ఎప్పుడూ చూడలేదు... గొడవ ఎలా ఉంటుందో ఇప్పుడు చూడటమేనని పవన్ కల్యాణ్ అన్నారు. గతంలో గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్ ఉన్నప్పుడు తెలంగాణ అంశంలో ఇలాంటి గొడవ చూశానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అసలు అసెంబ్లీలో ఇలా ప్రవర్తించవచ్చా అని తనకు అనిపిస్తోందని

అన్నారు. వైసిపి సభ్యులే ఈ రూల్‌ను బ్రేక్ చేస్తే ప్రజలకు ఏం చెబుతామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అసెంబ్లీలో గొడవలు జరిగితే కేసులు ఎందుకు పెట్టరని మంత్రి మనోహర్‌ను అడిగానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఇక్కడ సభ్యులపై కేసులు పెట్టడం లేదంటే అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారనే కదా అని పవన్ కల్యాణ్ చెప్పారు. నిన్న వైసీపీ సభ్యులు గవర్నర్‌పై చేసిన గొడవ మంచిది కాదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్‌గా ఆయన ఉన్నప్పుడు ధైర్యం చేయగలరా, కళ్లల్లో చూడగలరా అని పవన్ కల్యాణ్ నిలదీశారు. నిన్న మీడియా ప్రతినిధులు తనను అడిగారు... వైసీపీ అనేది గొడవలకు పర్యాయపదమని విమర్శించారు. నిన్న అసెంబ్లీలో గొడవ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్నేళ్లు వైసీపీ నేతలను తట్టుకొని నిలబడటం చూస్తే ఆయనకు హ్యాట్సాప్ చెప్పాలని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న వారి గొడవ చూస్తే ఎప్పుడైతే పేపర్లు విసిరేసి అక్కడికి వచ్చారో వివేకానంద రెడ్డి హత్య గుర్తుకువచ్చింది, ప్రజావేదిక, 200 ఆలయాల కూల్చివేతలు గుర్తుకువచ్చాయి, డాక్టర్ సుధాకర్ చనిపోవడం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు గుర్తుకువచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పారు. పత్రికాధిపతులపై దాడులు, టీడీపీ నేతలపై జరిగిన దాడులు, 53రోజులు చంద్రబాబును జైల్లో పెట్టిన విధానం గుర్తుకు వచ్చింది, అమరావతి రైతులును పెట్టిన హింస గుర్తుకువచ్చిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.



గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ఆయన ప్రసంగించినందుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటినుంచి వైసీపీ సభ్యులను ఇబ్బంది పెట్టవద్దని సీఎం చంద్రబాబు చెప్పారని.. అయినా వైసీపీ సభ్యుల వ్యవహారశైలి మారలేదని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న సభలో నుంచి వైసీపీ సభ్యులు బయటకు వెళ్లిపోవడంలో తమ తప్పులేకపోయినా గవర్నర్‌కు ప్రభుత్వం తరపున క్షమాపణలు చెప్పామని అన్నారు. గత జగన్ ప్రభుత్వం మూడు ముక్కలు ఆడటంతో పెట్టుబడులు రాక ఏపీ ఆర్థిక పరిస్థితి క్షీణించిందని వాపోయారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు ఈ సవాళ్లను ఎదుర్కొని ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్నారని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. గత కొంత కాలంగా రాష్ట్రం ఆర్థిక సుస్థిరత కోల్పోయినా సీఎం చంద్రబాబు దారిలో పెడుతున్నారని చెప్పారు. పంచాయితీరాజ్‌లో అవినీతికి తావు లేకుండా ఉద్యోగుల బదిలీలు చేశామని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. గ్రామ సభలు రికార్డు స్థాయిలో ప్లలె పండుగ రూపంలో నిర్వహించామని పవన్ కల్యాణ్ తెలిపారు. రూ. 4500 కోట్ల వ్యయంతో 30వేల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని అన్నారు. ఆరునెలల్లో 4300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 22500 గోకులాలను నిర్మించామని తెలిపారు. 268 మినిగోకులాలను మాత్రమే వైసీపీ ఐదేళ్లలో ఏర్పాటు చేసిందన్నారు. విజన్ 2047కు అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు జలజీవన్ మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. వీసీల నియామకాన్ని మెరిటోరియస్ ఓరియంటెడ్‌గా మంత్రి నారా లోకేష్ నియమించారని.. దానికి ఆయనను అభినందిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'ఏపీలో అటవీ విస్తీర్ణం 50శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. కొన్ని దేవాలయాలు అటవీ ప్రాంతంలో ఉన్నాయి. అక్కడికి అడవిలో కొత్తదారి గుండా భక్తులు వెళ్లారు. అందుకే ఏనుగులు దాడి చేశాయి.. గున్న ఏనుగులను పంపాలని చూడటంతో దాడి చేశాయి. కుంకి ఏనుగుల కోసం కర్నాటకకు వెళ్తే అక్కడి వారు రూ.125 కోట్లు తమకు లాభం వచ్చిందని అన్నారు. ఇక్కడి ఎర్రచందనం అక్కడ పట్టుకొని ఆ ఆదాయం పొందారు... ఈ విషయం గత అటవీ మంత్రి ఎలా చూస్తారు ఆయనే అటవీ భూమిని ఆక్రమించారు. గిరిజన ప్రాంతాల్లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గిరిజన ప్రాంతాల్లో రహదారులు వేశాం... దీంతో ఆయా ప్రాంతాల్లో అంబులెన్స్ కూతలు వినపడ్డాయి. వైసీపీ పాలనలో ఏపీ నలిగిపోతున్న కాలంలో వారి ప్రభుత్వం ఇంకోసారి వస్తే రాష్ట్రం ఏమవుతుంది. గత ప్రభుత్వంలో ఎంత మంది ఇబ్బంది పడ్డారు అంటే 90శాతం మంది చేతులెత్తారు. విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లాం.

# మండలిలో వైసిపి ,టిడిపిల మధ్య మాటల యుద్ధం

**అమరావతి:** ఏపీ శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చలో భాగంగా కూటమి, వైసీపీ ఎమ్మెల్సీల మధ్య రగడ చోటు చేసుకుంది. వాడీ వేడీ చర్చ జరగింది. అధికార పార్టీ తీరును ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఎండగట్టారు. హామీలు ఇచ్చి అమలు చేయలేదని, వలంటీర్లను తొలగించారని, ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అలాగే ఉద్యోగాల కల్పన అంశంపై మండలిలో వైసీపీ.. టీడీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. గవర్నర్ ప్రసంగం అంశంలో తెలుగు.. ఇంగ్లీష్‌లో ప్రచురణల మధ్య తేడా ఉంది అంటూ గందరగోళం నెలకొంది. ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అని చెప్పడం కూటమి ప్రభుత్వానికి ఎంత వరకు సమంజసమని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కల్యాణి ప్రశ్నించారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని మండిపడ్డారు. నాలుగు లక్షల మంది ఉద్యోగాలు కల్పించామని స్పష్టంగా గవర్నర్ ప్రసంగంలో ఉందని వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు.

దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. 'మేము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదు.. ఉద్యోగ అవకాశాలు కల్పించామనే చెప్పాం.. నియమించామని చెప్పలేదు' అని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు వాస్తవాలు మాట్లాడాలన్నారు. వాకౌట్ చేయొద్దని.. అన్నింటిపైనా చర్చిద్దామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం కావాలని అంటారు... మళ్ళీ ఇంగ్లీష్‌లో చెప్తే ఇబ్బంది అంటారని మంత్రి అన్నారు. గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని.. తప్పుంటే మార్చుకుంటామని చెప్పండి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ ఎంపీలపై ఆధారపడి ఉందంటూ వైసీపీ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేష్ తప్పుబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి మద్దతు తెలిపామని స్పష్టం చేశారు. కేంద్రం మెడలు వంచి నిధులు తీసుకొస్తామని ఆనాడు పులివెందుల ఎమ్మెల్యే అన్నారని.. ఏమైందని అని ప్రశ్నించారు. ఐదేళ్లలో రాష్ట్రానికి చేసిందేంటి అని వైసీపీని నిలదీశారు. ఆనాడు రాష్ట్రాన్ని కాపాడాలని ప్రధాని మోదీని చంద్రబాబు, పవన్ కోరారని.. దానిలో భాగంగా ఇప్పుడు రైల్వేజోన్‌ను తీసుకొచ్చామని.. పోలవరం నిధులు, అమరావతికి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీఏ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా చాలా అవసరమన్నారు. ఎలాంటి కండిషన్లు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు కోసం టీడీపీ, జనసేన చేరామని.. అన్‌కండిషనల్‌గా మద్దతు తెలుపుతామన్నారు. ఐదేళ్లలో వైసీపీ తీసుకురాని నిధులను.. తొమ్మిది నెలలో రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అలాగే వైసీపీ నేతలకు కూడా మంత్రి స్టాం÷–రగ్ వార్నింగ్ ఇచ్చారు.

ఎవరైతే చట్టాలను ఉల్లంఘించి టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడి చేశారో వారిని వదిలే ప్రసక్తే లేదని.. మార్క్ మై వర్డ్స్ అంటూ హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో ఇంగ్లీష్ మీడియంపై రగడ చోటు చేసుకుంది. ఇంగ్లీష్ మీడియం లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఎలా వస్తాయని వైసీపీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశ్నించగా.. హోంమంత్రి అనిత ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ సభ్యులు తెలుగును అవమానిస్తున్నారని మండిపడ్డారు. తెలుగు మీడియంలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత స్థానానికి వెళ్లారని.. ఆ విషయం వైసీపీ ఎమ్మెల్సీలకు తెలియదా అంటూ మండిపడ్డారు. వెంటనే వైసీపీ సభ్యులు తమ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మంత్రులు గొట్టిపాటి, డోలా బాలవీరాంజనీయ స్వామి,తదతరులు కూడా వైసిపి అతస్యాల ప్రచారాన్ని ఖండించారు. అయితే మంత్రులు పదేపదే లేచి అడ్డుకోవడంపై ఛైర్మన్ మోషెస్ రాజు అభ్యంరతం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు



**హైదరాబాద్:** మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేని అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని..

దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు. యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకోవాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సతీక్క వ్యాఖ్యలు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో డితే రాజీనామా చేస్తారా

**సిద్ధిపేట:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. మంగళవారం రఘునందన్ రావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు. కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా

చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు.. ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు. అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు. బీసీలలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 14నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తన కోసం మూడు రోజులు కష్టపడితే తాను ఆరేళ్లు మీ కోసం కష్టపడతా నిరుద్యోగులకు అండగా ఉంటానని మాటిచ్చారు. ఎమ్మెల్సీ జీతం నుంచి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

## ఎండాకాలం రాకముందే నీటికష్టాలు

హైదరాబాద్: కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఏ ఒక్కరోజు కూడా నీటి కష్టాల్లేవని.. కానీ ఇవాళ ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు మొదలయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలు మొలయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకు ముందెప్పుడూ హైదరాబాద్‌లో ఇలాంటి తాగునీటి సంక్షోభం రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదికే పరిస్థితి విషమించింది. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని ఊదరగొట్టుకోవడం

సిగ్గుచేటు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాం. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించాం. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడులు దుంకినయి. కాంగ్రెస్ పాలనలో చెరువులు ఎండిపోతున్నాయి. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారంలో మునిగిపోయింది. పాలనపై శ్రద్ధ పెట్టకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలలో బిజీగా ఉన్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

**హైదరాబాద్:** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్– 285, వికారాబాద్ జిల్లా– 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా– 15 వేలు, నారాయణపేట జిల్లా– 12 వేలు, వనపర్తి జిల్లా– 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా– 13 వేలు, గద్వాల్ జిల్లా– 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా– 6 వేలు, రంగారెడ్డి జిల్లా– 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు

జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...

**హైదరాబాద్**: హైదరాబాద్‌వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్‌పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హోటల్ వరకు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చాదర్‌ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు.. ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటికి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్టు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికారులకు సూచించినట్టు వివరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటికి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్టు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## నమ్మి ఓట్లేస్తే ప్రజలు, రైతులకు రేవంత్‌రెడ్డి చుక్కలు

**వరంగల్:** కాంగ్రెస్ బూటకపు మాటలను నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు రేవంత్‌రెడ్డి చుక్కలు చూపిస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ప్రజలు, రైతుల కష్టాలు పట్టించుకునే స్థితిలో అటు బీజేపీగానీ, ఇటు కాంగ్రెస్ గానీ లేదని ఆయన ఆరోపించారు. జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను దయాకర్‌రావుతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు మిర్చి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. అబద్ధాలు చెప్పి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. బోగస్ మాటలు మాట్లాడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో, అబద్ధాలు మాట్లాడడం మానుకో అని హెచ్చరించారు. రైతు బంధు ఇవ్వలేదు, రుణమాఫీ పూర్తి చేయకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లలో పెట్టుకుంటున్నారని విమర్శించారు. మిర్చి రైతును ఆదుకోవాలి, క్వింటాకు 25 వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం



## టైమ్ డేట్? రాసుకోండి ఎవరినీ వదిలేది లేదు: మంత్రి లోకేశ్

**అమరావతి, ఉదయం న్యూస్**



టైమ్ డేట్? రాసుకోండి ఎవరినీ వదిలేది లేదు మంత్రి లోకేశ్
ఆంధ్రప్రదేశ్ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయవద్దని మంత్రి నారా లోకేశ్ వైసీపీ సభ్యులకు సూచించారు. విశ్వవిద్యాలయాల్లో బెదిరించి వీసీలను రాజీనామా చేయించాం అనడం సరికాదన్నారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ. వీసీల రాజీనామాకు ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలపై విచారణ జరుగుతుందన్నారు. అందుకే ఒకరు జైలులో ఉన్నారని అన్నారు. ఎవరైతే తమ కార్యకర్తలను, ప్రజలను ఇబ్బంది పెట్టారో వారిని వదిలేది లేదని వాళు టైమ్? డేటు రాసి పెట్టుకోవాలన్నారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**ఎమ్మిగనూర్ ఉదయం న్యూస్ ప్రతినిది**




ఎమ్మిగనూరు పట్టణంలో ఫిబ్రవరి 25 ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే ఉండాలని సిఐటి యు ఆధ్వర్యంలో బ్యాంకు ముందు ధర్నా 2006 సంవత్సరములో ఏర్పడ్డ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకును నేడు అమరావతికి తరలించడం సరైనది కాదని కడప లోనే ఉండాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ముందు సిఐటి యు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సొంత భవనాలు కలిగి ఉన్న ఏపీజీబీ బ్యాంకును కడపలో ఉన్నదని కాబట్టి రాయలసీమకు ప్రధాని కార్యాలయము ఉండడం అవసరమన్నారు తేదీ 4 11 2024న కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ విడుదల చేసిన మార్గదర్శి ప్రకారం పెద్ద గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఉన్న చోటే ఏర్పాటుకు అనుమతులు కూడా కడప లోనే ఉండడానికి అవసరమన్నారు ఏపీజీబీ బ్యాంకు సర్వీసులు ఇతర బ్యాంకులతో సమానంగా డెబిట్ కార్డు మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ వాట్సాప్ బ్యాంకింగ్ ఆన్లైన్ అకౌంట్స్ ప్రారంభించడం జరిగింది. రైతులకు పొదుపు మహిళలకు ప్రజలకు అన్ని సేవలు అందించడంలో మంచి ఫలితాలు ఉన్నాయని సిఐటి నాయకులు తెలిపారు క్లస్టర్ మరియు దాదాపు 8 6 లక్షల పాయింట్ 75 లక్షల ఖాతాదారులు ట్రాన్సాక్షన్ జరుగుతుందని అన్నారు అందువల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతమైన కడపలోనే ఏపీజీబీ బ్యాంకు ఉండాలని సిఐటి యు నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు
ఈ కార్యక్రమంలో సిఐటి కార్యకర్తలు ఏపీజీబీ సిబ్బంది ఎం గిరిబాబు కేకు సురక్షకుమార్ చందు రామన్న రాజు ఖాతాదారులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ పట్టణం మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మన చౌదరి

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




రహదారి ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న నిర్మాణాల ప్రగతిని వివరించారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను పది రోజులుగా పూర్తి చేయాలని, జిల్లాలో అక్కడక్కడ పెండింగ్లో ఉన్న మెదక్-ఎల్కతుర్తి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను మరియు నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు.

అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు మరియు మహిళా శక్తి భవనం నిర్మాణానికి లెంకలగడ్డ మరియు ఉమ్మాపూర్ లలో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మరియు తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి విస్తీర్ణం తదితర వివరాలను అందించారు.

## మహా శివరాత్రి ఉత్సవాలకు వేల సంఖ్యలో తరలి వెళ్లిన భక్తులు బద్వేలు ఆర్టీసీ డిపో నుండి 22 ప్రత్యేక బస్సులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**






మహాశివరాత్రి సందర్భంగా బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వెలసిన శివాలయాలకు మంగళవారం మధ్యాహ్నం నుండి వేల సంఖ్యలో భక్తులు తరలి వెళ్లారు బద్వేల్ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేకంగా శివరాత్రి ఉత్సవాలకు 22 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు అంతేగాక చాలామంది భక్తులు సొంత వాహనాలు ఏర్పాటు చేసుకుని శివ క్షేత్రాలకు వెళ్లడం జరిగింది శివరాత్రి సందర్భంగా శివాలయాలను నిర్వాహకులు దేవాదాయ శాఖ అధికారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు బద్వేల్ పట్టణంలోని నాగుల చెరువు శివాలయం రూపారం పేట శివాలయం చెన్నంపల్లి సమీపంలోని శివాలయం వనంపుల గ్రామంలో వెలసిన వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శివాలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు బి కోడూరు మండలం మేక వారి పల్లి గ్రామంలో వెలసిన శివాలయం గోపవరం మండలం మన్యంకొండ స్వామి ఆలయం లంక మల్ల అభయారణ్యంలో వెలిసిన వందల సంవత్సరాల నాటి లంక మల్లేశ్వర స్వామి శివాలయం భక్తులతో కిట కిట లాడబోతుంది బద్వేల్ కు కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంక మల్లేశ్వర స్వామి ఆలయం త్రేతా యుగములో స్వయంగా శ్రీరామచంద్రుడు కట్టించినట్లు చరిత్ర కార్లు చెబుతారు ప్రకృతి సంపదతో కూడిన ఈ అరణ్యం ప్రపంచంలోనే ఎంతో అరుదైన ఎర్రచందనం చెట్లకు ప్రసిద్ధి ఈ ఆలయానికి వెళ్లెందుకు మహాశివరాత్రి పర్వదినలో మాత్రమే బద్వేలు ఆర్టీసీ డిపో వారు ప్రత్యేకంగా భక్తుల కోసం బస్సులు నడుపుతారు శివరాత్రి పర్వదినాల్లో పలువురు రాజకీయ నాయకులు అధికారులు శివాలయాలు సందర్శిస్తారు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం శివ పార్వతుల కళ్యాణం రంగ రంగ వైభవంగా జరిపిస్తారు కళ్యాణ మహోత్సవా లో వందలాదిమంది భక్తులు కుటుంబాలతో సహా పాల్గొంటారు భక్తులు మహాశివరాత్రి పర్వదినం రోజున శివాలయాల్లో జాగరణ చేస్తారు అలాగే అన్ని శివాలయాల్లో అన్న ప్రసాదాలు చేస్తారు ఆలయాల వద్ద హరికథలు బుర్రకథలు వీరబ్రహ్మేంద్రస్వామి నాటకాలు వేసి భక్తులకు రంజింప చేస్తారు ఏది ఏమైనా బుధవారం జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు ప్రత్యేక శోభను తీసుకువస్తాయి

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

### మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. ఎస్పీ

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



దక్షిణకాశీ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు దర్శించుకుని, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అధికారులు పలు సూచనలు చేశారు.
క్యూ లైన్లు, కోడె మొక్కు లైన్, ధర్మగుండం, ప్రధాన ద్వారం, ప్రసాదం తయారీ కేంద్రాన్ని, అంబేద్కర్ కూడలిని పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని వివరించారు.
కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహాశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గ్రామంలో పొలం పిలుస్తోంది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలో ని చింతలచెరువు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ మొక్కజొన్న, సజ్జ పంటలలో పాటించవలసిన సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. అదే విధంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు విశిష్ట సంఖ్య యొక్క ఆవశ్యకత గురించి తెలిపారు. ప్రభుత్వం నుండి అందించు ప్రతి పథకమునకు ఈ రైతు విశిష్ట సంఖ్యనే ఆధారం కనుక సొంత పొలం కలిగిన ప్రతి రైతు మీ పొలం కలిగిన రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా ఈ పంట ప్రక్రియలో మండలంలో చింతలచెరువు గ్రామం వెనుకంజలో ఉన్నందున త్వరితగతిన రైతులు పంట నమోదు చేసుకోవాలని, ఈ పంట నమోదు మరియు ఈ కె.వై.సి కొరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మార్చి 3 వ తేదీ చివరి తేదీ కనుక అందరు రైతులు గమనించి ఈ పంట నమోదు, ఈ కె.వై.సి పూర్తి చేసుకోవాలని కోరడమైనది.

## 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు

**ఉదయం న్యూస్ వనపర్తి.**



మార్చి 2వ తేదీ ఆదివారం వనపర్తికీ రానున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిమంగళవారం ముఖ్యమంత్రిని కలిసిన నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గౌరవ డాక్టర్ మల్లు రవి , వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి .వచ్చే నెల మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్ముల రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుఈ క్రమంలో మంగళవారం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రి కి అందజేశారు ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు

## ఇటుకులు బట్టీలపై తాహశీల్దార్ కు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యం





కార్యాలయాని కే పరిమితమైన తాహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు: ఏఐటీయూసీ

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరులో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టీలపై చర్యలు తీసుకోవాలని తాహశీల్దార్ కు ఫిర్యాదు చేస్తే స్పందించడం లేదని, కార్యాలయానికి పరిమితమైన తాహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, విజేంద్ర తెలిపారు.
అనంతరం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటుకుల బట్టి యజమానులు ఇతర రాష్ట్రాల నుండి ఒప్పంద కూలీలు తీసుకొచ్చి ఆ కూలీలకు కనీస భద్రత, బీమా సౌకర్యం, ఇళ్ల సౌకర్యం లేకుండా పాటు బాల కార్మికులైన వారి పిల్లలతో 24 గంటలు పని చేయిస్తున్నారని, ఒప్పంద కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని తాహశీల్దార్ కి గత 10 రోజుల క్రితం స్పందన కార్యక్రమంలో ఫిర్యా దు చేస్తే ఏమాత్రం ఇప్పటివరకు ఇటుకుల బట్టీల వైపు కన్నెత్తి చూడడం లేదని,ఆయన కు ఆదాయంపై ఉన్న శ్రద్ధ పిటిషన్లు పరిష్కరించాలని లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
అదేవిధంగా ఇటుకల బట్టిలో 8 మంది కార్మికులు మరణించిన దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.
ఇటుకుల బట్టి యజమానులు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ నిబంధనగా ప్రకారంగా గనుల శాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ, అటవీ శాఖ రవాణా శాఖల అనుమతులు ఉండాలి, వాటిని ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని నిబంధన ఉన్న ఆ నిబంధనలను గాలికి వదిలి జాతీయ రహదారి పక్కన నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
కాబట్టి ఇప్పటికైనా తాహసిల్దార్ కార్యాలయానికి పరిమితం కాకుండా కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు ఇచ్చిన ఇటుకల బట్టీల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని అనుమతి లేని బట్టీలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ సహాయ కార్యదర్శి వీరేష్ నరసింహులు, వీరాంజనేయులు,శివ,తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి”

**ఉదయం న్యూస్**



ఒకానొక కల్పంలో బ్రహ్మకి శ్రీ మహావిష్ణువుకి ‘నేను అధికుడను అంటే నేను అధికుడను’ అని వాదోపవాదం జరిగింది. వీరి మధ్య వాదోపవాదం జరుగుతుండగా అది తీవ్రస్థాయిని పొందుతుంటే దేవతల మొరవిన్న పరమేశ్వరుడు ఒక జ్యోతి స్తంభంగా వారి మధ్య ఆవిర్భవించాడు. అదే మహాశివరాత్రి. దేశము, కాలము కలవడం చాలా కష్టం. అందుకనే జన్మమునకు ఒక్క శివరాత్రి అని శాస్త్రం పిలిచింది. ఆనాడు వేకువఝామున చక్కగా తలస్నానం చేసి వచ్చి కూర్చుని సృష్టికర్త స్థితికర్త ప్రళయకర్త అయిన పరమేశ్వరుని ప్రార్థిస్తూ నామం చెప్తూ ఈశ్వర సాకార మూర్తులకు తెల్లబియ్యం అక్షతలు ఒక్కొక్క గింజ వేస్తూ రుద్రాధ్యాయంతో పూజచేసి నైవేద్యం పెట్టి ఆ ప్రసాదమును మీరు మీ పిల్లలు తీసుకుంటే పరమాత్మ మిమ్మల్ని ఎంతగానో కృపచేస్తారు.ఓం నమః శివాయ

## ఊబకాయాన్ని నివారించే మెంతికూర



**ఉదయం న్యూస్**

తోటకూర, పాలకూరలంత తరచుగా కాకున్నా మెంతికూర కూడా మన మెనూలో ఉంటూనే ఉంటుంది. బంగాళదుంపలు, బఠాణీలతో చేర్చి వండితే బలే కమ్మగా ఉంటుంది కదూ !ఇంతకీ ఇందులో ఎన్ని సుగుణాలున్నాయో %!మెంతికూర తినడం వల్ల శరీరానికి పీచు, ఐరన్, జింక్, క్యాల్షియం, సోడియం, పొటాషియం, కాపర్, మెగ్నీషియం, భాస్వరం, ఎ, సి విటమిన్లు అందుతాయి.రోగనిరోధక శక్తి పెరుగుతుంది.జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది, ఆకలి పెరుగుతుంది.ఇది కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రిస్తుంది. రక్తం గడ్డకట్టదు.గాయాలు త్వరగా మానతాయి.ఊబకాయం రాదు.గ్యాస్ట్రిక్ సమస్య రాకుండా కాపాడుతుంది.చర్మానికి నునుపు, మెరుపు వస్తాయి.శ్వాస సమస్యలు తగ్గుతాయి.జుట్టు రాలదు, కుదుళ్లు దృఢంగా ఉంటాయి.మూత్రపిండాల పనితీరు మెరుగవుతుంది.నెలసరిలో వచ్చే ఇబ్బందుల నుంచి ఉపశమనం కలుగుతుంది.కాలేయాన్ని రక్షిస్తుంది.ఎముకలకు పటుత్వం వస్తుంది బాలింతలు మెంతికూర తినడం వల్ల పాలు బాగా పడతాయి.దీంతో కూర, పచ్చడి, సూప్, సలాడ్ చేయెుచ్చు. పరోటా, శాండ్విచ్ మొదలైనవాటిల్లో వేయెుచ్చు.

## మార్చి 5న మండల సర్వసభ్య సమావేశం...ఎంపీడీవో విశ్వ మోహన్

**తుగ్గలి:ఉదయం న్యూస్**



: మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మార్చి 5న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు. మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎర్ర నాగప్ప ఆధ్వర్యంలో మార్చి 5న బుధవారం రోజున ఉదయం 11:00 గంటలకు ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచులు,ఎంపీటీసీలు మరియు ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని,అదేవిధంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్

## సిపిఐ భూ పోరాటాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి

### గుడిసె వాసుల సమస్యలను ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాను

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



సంవత్సర కాలంగా కాపురం ఉంటున్న గుడిసె వాసుల పై రెవిన్యూ అధికారులు ఒత్తిడి ఆపాలి

బద్వేల్ నియోజకవర్గం లోని గోపవరం మండలం పి పి కుంట వద్ద గల సంవత్సర కాలంగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని అదేవిధంగా బద్వేల్ మండలం సి కొత్తపల్లి గ్రామ పొలంలో పేదలు చిన్నపాటి రేకుల షెడ్లు తీసుకొని నివసిస్తున్న పేదలపై రెవెన్యూ అధికారులు కన్నెర్ర చేస్తూ గుడిసెలను రూములను కూల్చివేస్తామని చెప్పడం హేయమైన చర్యని దీన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు %చీణ% విజయ జ్యోతి తెలిపారు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో పి పి కుంట, సి కొత్తపల్లి జరుగుతున్న భూ పోరాటాలను ఐదు రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాలను ఆమెసందర్శించారు ఈ దీక్షలు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..... గోపవరం మండలం పి పి కుంట వద్ద సంవత్సర కాలంగా ఇండ్లు లేనినిరుపేదలు సర్వేనెంబర్ 15 61 నందు దాదాపు 400 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారని మౌలిక సౌకర్యాలైన కరెంటు నీళ్లు రోడ్లు లేకపోయిన చిమ్మ చీకట్లో పేదల బ్రతుకులు సాగిస్తూ ఉంటే అలాంటి వారిపై రెవెన్యూ పోలీస్ అధికారులు వాటిని కూల్చివేస్తామని హెచ్చరిక జారీ చేయడం సరికాదని వారి న్యాయబద్ధమైన సమస్యకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని ఆమె తెలిపారు అదే విధంగా సి కొత్తపల్లి గ్రామ పొలంలో 250 ఎకరాలు అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసి కంచెలు వేసుకొని జామాయిల్ చెట్లు, జామ మామిడి చేసుకుని అనుభవిస్తూ ఉంటే కనీసం వాటిని స్వాధీనం చేసుకోకపోగా ఏ ఒక్కరి పైన ఒక కేసైనా కట్టినారా అని ఆ ప్రశ్నించారు పాలకులకు అధికారులకు చిత్తశుద్ధి ఉంటే కబ్జాదారుల భరతం పట్టి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆమె కోరారు నిజమైనటువంటి ప్రజలకు అండగా దండగ ఉండేది కేవలం కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ అని ఈ పేదల సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పి.పి కుంట భూ పోరాట కన్వీనర్ పీ.వీ రమణ సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య మహిళా సమైక్య నాయకురాలు విజయమ్మ నాయకులు వెంకటయ్య ఓబులేసు గురయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ సుబ్బరాయుడు శివ నరసింహ రామసుబ్బారెడ్డి నరసయ్య రవి తదితరులు పాల్గొన్నారు



## శివస్వాముల ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**

శివరాత్రి సందర్భంగా శివస్వాములు శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం కోసం ఇరుముడులతో బయలుదేరుతున్న సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వీడ్కోలు పలికారు. గురుస్వామి ధర్మయ్య యాదవ్,అంజి గురుస్వామి,తోట.శ్రీను,బెంగాలీ.రఘు స్వాములు, సాదరంగా ఆహ్వానించి గౌరవ నిరంజన్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దీక్ష చేసిన స్వాములు సురక్షితంగా స్వామి దర్శనం చేసుకోవాలని కోరారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్,నాగన్న యాదవ్,బండారు.కృష్ణ, దేవర్ల.నరసింహ,ప్రభాకర్,ఇమ్రాన్,చిట్యాల.రాము,ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## మాది ఇండియా టీం..కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

### 27న జరిగే మ్యాచ్ లోనూ కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం
### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా

సీఎం వస్తే టీచర్లకు డీఏలు, జీపీఎఫ్ పైసలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ప్రకటిస్తారని భావించినం.ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలపై ప్రకటన చేస్తారని యువత ఆశించింది

గుజరాత్, మధ్యప్రదేశ్ లోనే కాదు తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకులవంటి కులాలకు రిజర్వేషన్లు అమలవుతున్నయ్,

మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదే.12.5 శాతం ముస్లిం జనాభాలో 10.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపితే బీసీల పొట్ట కొడితే ఊరుకునే ప్రసక్తే లేదు.

మీ పాలనలోనే ఫోన్ ట్యాపింగ్ దొంగలు విదేశాలకు పారిపోయింది నిజం కాదా సీబీఐ విచారణ కోరితే హైకోర్టు ముందే మీ అడ్వోకేట్ జనరల్ ఒప్పుకోని మాట వాస్తవం కాదా?

దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి దోషలందరి సంగతి తేలుస్తాం.విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదికిచ్చి 3 నెలలైనా చర్యలేవి?కాళేశ్వరం, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము మీకు లేదా?వెనుకబాటు ఆధారంగా నిధుల పంపిణీ ఉంటుందనే సోయి లేదా సీఎం,

తెలంగాణ రెవిన్యూలో హైదరాబాద్ వాటా అత్యధికం.హైదరాబాద్ సొమ్మును ఆదిలాబాద్, ఆసిఫాబాద్ వంటి వెనుకబడి ప్రాంతాలకు నిధులు ఖర్చు చేస్తోంది నిజం కాదా?ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రాంతీయ వైషమ్యాలు రెచ్చగొట్టాలనుకుంటారాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్.ఉద్యోగాల కల్పన, నిధుల ఖర్చుపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్

సవాల్ విసిరితే సీఎం తోకముడిచారని ఎద్దేవా,

మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతాం, అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు.

కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంజయ్ ఏమన్నారంటే,ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగబోతోంది. ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి. పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్ కు ఓటేయండి. బీజేపీ గెలిస్తే పట్టభద్రుల, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తాం.కుల గణనకు మేం వ్యతిరేకం కానేకాదు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నాం. తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకుల కులాలకు ఎప్పటి నుండో రిజర్వేషన్లు అమలు.

## మేడిగడ్డ వ్యవహారం..కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరపు అడ్వకేట్. అయితే కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా, పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరపున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.అసలేం జరిగింది:మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్ రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో విచారణ జరుగుతుండగానే, ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక పిటిషన్‌కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరఫు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ముగిసిన అంగన్వాడీ టీచర్ల శిక్షణ కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



అంగన్వాడి కేంద్రాల యందు ప్రాథమిక విద్య బలోపేతం చేయడంలో ఆరు రోజులు నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం తుగ్గలి జడ్పీ హైస్కూల్ నందు మంగళవారం ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పిల్లలలో సమగ్ర అభివృద్ధి పెంపొందించేలా వస్తువుల ద్వారా నేర్పిస్తూ,వివిధ రకాల ఆటలు, కృత్యాల ద్వారా పిల్లల సంపూర్ణ అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థుల నైపుణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ లలిత,రిసోర్స్ పర్సన్ చంద్రమోహన్,భాస్కర్ రెడ్డి,వరలక్ష్మి సూపర్వైజర్లు త్రివేణి,అంబిక, అంగన్వాడి టీచర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 200 పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు:

**పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ఎస్ ఆక్ట్ 144 సెక్షన్ అమలు**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయి

ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

సిరిసిల్ల, తంగలపల్లి, చందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.

ఈనెల 27 వ తేదీన జరుగు ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా 200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఏర్పాటు చేసిన 41 పోలింగ్ కేంద్రాలో 23,347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేల పోలింగ్ పక్రియ మొదలు నుండి పూర్తి అయ్యేవరకు పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని పోలీస్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 బి ఎన్ ఎస్ ఎస్, ఆక్ట్ 144 సెక్షన్, అమలులో ఉంటుందని, 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని,ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి తెలిపారు.

ఎస్పీ పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,రూరల్ సిఐ మొగిలి, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.


## నేటి నుండి బోడబండ పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం...ధర్మకర్త అప్పా వేణు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల పరిధిలోని గల ఉప్పర్ల గ్రామ సమీపంలోని గల బోడబండ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి మహాశివరాత్రి ఉత్సవ వేడుకలు బుధవారం నుండి ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త అప్పా వేణు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేదీ బుధవారము ఉదయం శ్రీ అప్పా చంద్రశేఖర్ గారి ఇంటి నుండి స్వామి వారి ఆభరణములు శ్రీ పక్కీరప్ప స్వామి దేవస్థానమునకు చేరుతాయని, బుధవారము సాయంత్రం శ్రీ బోడబండ పక్కిరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి గారి ఉత్సవమూర్తులు అప్పా
సంజీవులు,అప్పా రవి,అప్పా లక్ష్మీ నారాయణ గార్ల ఆధ్వర్యమున అప్పా వెంకటరాముని ఇంటి నుండి ఊరేగింపు జరిగినపిమ్మట బోడబండ దేవస్థానమునకు చేరుతాయని
తెలియజేశారు.గురువారము ఉదయం 8 గంటలకు శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి,శ్రీ ఆంజనేయులు తాత ఉత్సవమూర్తులు అప్పా నారాయణ స్వామి ఆధ్వర్యమున గంగా స్నానం నిర్వహిస్తారని,అనంతరం 11 గంలకు నుండి పెరవలి గ్రామము గవ్వల గురునాథము,మొగలగవెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ రంగన్న తాత,శ్రీ పక్కీరప్ప తాత భక్తాదులు మరియు హైదరాబాద్ శ్రీరాములు గార్లచేత ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమము జరుగునని, గురువారం సాయంత్రం 5-00 గం.లకు శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి శ్రీ ఆంజనేయులు తాత గార్ల రథోత్సవము శ్రీ అప్పా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతుందని వారు తెలియజేశారు. 28వ తేదీ శుక్రవారము శ్రీ స్వామి వారి హుండి అప్పా వేణు (ధర్మకర్త),అప్పా నారాయణ స్వామి,అప్పా సత్యన్న, అప్పా వెంకట రాముడు,అప్పా వెంకటేశ్,అప్పా సురేష్ గార్ల ఆధ్వర్యంలో లెక్కించబడునని ఆలయ ధర్మకర్త అప్పా వేణు తెలియజేశారు. మహాశివరాత్రి వేడుకలకు భక్తాదులందరు విచ్చేసి శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త అప్పా వేణు తెలియజేశారు.అదేవిధంగా చెన్నంపల్లి గ్రామం నందు శివరాత్రి పర్వదినాన చెన్నంపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులు సప్లయర్ గోపాల్ రెడ్డి అధ్యక్షతన గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.అదేవిధంగా సాయంకాలం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.

## సెలెక్ట్ అయిన డోన్ పాత పేట హైస్కూల్ విద్యార్థి



డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన %NMMS% ఉపకార వేతనం నకు సెలెక్ట్ అయిన విద్యార్థి బి.శ్యాం కుమార్ కు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాబు, వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితం పొందవచ్చు అని తెలిపారు. సబ్జెక్టు వారిగా చక్కగా నేర్చుకుని, రీజనింగ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట లక్ష్మీ,రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, సుబ్బరాయుడు, మధు సూధన్ రెడ్డి, విజయ కుమార్, సుభాన్, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, రమేష్ , భాను ప్రకాష్ రెడ్డి, భారతి, ముని రాజు, శర్మ, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ శిక్షణా కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



జ్ఞానజ్యోతి అంగన్వాడి టీచర్స్ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాగలమర్రి నందు ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో %MEO% 1 అనురాధ, %MEO% 2 న్యామతుల్ల, %ICDS% సూపర్వైజర్ సుశీల, %DRPS% రవి శంకర్ రెడ్డి, మహబూబ్ హుస్సైన్ గారు పాల్గొన్నారు. వారు అంగన్వాడి టీచర్లకు నాణ్యమైన బోధనా విధానాలు, పిల్లల సమగ్ర అభివృద్ధి, పోషణ మరియు సృజనాత్మక బోధన వంటి అంశాలపై మార్గదర్శకత అందించారు. ఈ శిక్షణ ద్వారా అంగన్వాడి టీచర్లు ఆధునిక విద్యా పద్ధతులు, బాలల అభివృద్ధికి అవసరమైన విధానాలు నేర్చుకుని, వాటిని తమ పనిలో ఉపయోగించేందుకు సన్నద్ధమయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అందరూ అధికారులకు, శిక్షకులకు, సహాయక సిబ్బందికి అంగన్వాడి టీచర్లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# యూపీఐ లిమిట్ రూ.5 లక్షలకు పెంపు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సెక్యూరిటీల మార్కెట్లో చెల్లింపులు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తెలిపింది. సురక్షితంగా, సమర్థవంతంగా చెల్లింపులు చేసేందుకు, మోసగాళ్ల నుంచి చట్టబద్ధమైన ఆర్థిక ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యూపీఐ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రస్తుతం దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)దే అగ్రస్థానం. నిత్యం కోట్లల్లో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు సైతం యూపీఐ అనుమతించారు. అయితే, యూపీఐ




ద్వారా మోసాలు పెరుగుతున్న క్రమంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీల మార్కెట్‌లో చెల్లింపులు సురక్షితంగా, సమర్థవంతంగా ఉండేందుకు, మోసగాళ్ల నుంచి ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. తమ వద్ద నమోదు చేసుకున్న ఆర్థిక ఇంటర్మీడియరీల కోసం ప్రత్యేక యూపీఐ అడ్రస్ రూపొందించాలనుకుంటున్నట్లు తెలిపింది. ఇలా చేయడం ద్వారా ఇన్వెస్టర్లు నమోదిత కంపెనీలకు మాత్రమే చెల్లిస్తున్నామని సులభంగా నిర్ధారించుకునేందుకు అవకాశం లభిస్తుందని సెబీ తెలిపింది. క్యాపిటల్ మార్కెట్ ట్రాన్సాక్షన్ల కోసం యూపీఐ పేమెంట్ల పరిమితిని రోజుకు రూ. 5 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ పరిమితి రోజుకు రూ. 2 లక్షలుగా ఉంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ ప్రతిపాదనలపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఫిబ్రవరి 21వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది.

మార్కెట్లో చెల్లింపులకు యూపీఐ విధానాన్ని 2019 లో తొలిసారి అందుబాటు లోకి తీసుకొచ్చింది సెబీ. అయితే, యూపీఐ చెల్లింపుల ద్వారా మోసాలు ఎక్కువయ్యాయి. పలు నమోదు కాని కంపెనీలు ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించి, మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ సమస్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పరిష్కరించేందుకు ప్రతి నమోదిత ఇంటర్మీడియరీ కోసం ప్రత్యేక ఆల్ఫాన్యూమరిక్ యూపీఐ ఐడీ రూపొందించాలని సెబీ ప్రతిపాదించింది. సరైన ఇంటర్మీడియరీకే యూపీఐ పేమెంట్లు చేరినట్లు నిర్ధారించుకునేందుకు వీలుపడుతుందని తెలిపింది. నిర్ధారణ కోసం పచ్చ రంగు త్రికోణాకారంలో, థమ్స్ అప్ చిహ్నాన్ని పంపుతారు. ఇలా త్రికోణాకారం, థమ్స్ అప్ గుర్తులు రాలేదంటే అనధికార సంస్థకు చెల్లింపులు చేసినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

## రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్..

వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు భారీ ఉపశమనం కల్పిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది కేంద్రం. ఈ మేరకు బడ్జెట్లో ప్రకటన చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కొత్త పన్ను విధానాన్ని మరింత ఉన్నతీకరించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ రవి అగర్వాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. 90 శాతానికిపైగా పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానంలోకి మారిపోతారని అంచనా వేశారు. ఇప్పటికే పాత పన్ను విధానం నుంచి కొత్త విధానంలోకి 75 శాతం మంది ట్యాక్స్ పేయర్లు మారిపోయారని తెలిపారు.

'కొత్త పన్ను విధానంలో ఎలాంటి తగ్గింపులు, మినహాయింపులు ఉండవు. దీంతో ట్యాక్స్ నిపుణుల అవసరం లేకుండానే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసుకోవచ్చు. సాధారణ పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం వెల్లడించేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని లేదు. ఐటీఆర్- 1 ఫామ్ ద్వారా ముందుగానే వారి ఆదాయ వివరాలు, టీడీఎస్ వంటివి నమోదై ఉంటాయి.' అని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు.

గత సంవత్సరం 90 వేల మంది ట్యాక్స్ పేయర్లు తప్పుడు లేదా బోగస్ మినహాయింపులు క్లెయిమ్ చేస్తూ రిటర్నులు దాఖలు చేశారని రవి అగర్వాల్ తెలిపారు. ఆ తర్వాత సవరించిన రిటర్నులు సమర్పిం చి రూ.1000 కోట్ల వరకు పన్ను చెల్లించా రని పేర్కొన్నారు. 90 లక్షల మంది ఐటీఆర్-యూ (అప్‌డేటెడ్ ఐటీఆర్)లు సమర్పించడంతో ప్రభుత్వానికి రూ.8500 కోట్లు పన్నులు వచ్చాయన్నారు.

ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్ ద్వారా హ్యూమన్ ఇంటెలి జెన్స్ వినియోగించడం ద్వారా వివిధ రకాల డేటాను ఎలక్ట్రానిక్ పద్ధతిలో విశ్లేషించడం ద్వారా ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారుల పూర్తి సమచారాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు.

బోగస్ తగ్గింపు క్లెయిమ్‌లతో ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తే దొరికిపోతారని హెచ్చరించారు సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్. సరైన వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే చాలా మంది సరైన వివరాలు నమోదు చేస్తున్నారని, దీంతో ఎక్కువ మంది ఐటీ రిటర్నులను స్క్రూటినీ చేయాల్సిన అవసరం రావడం లేదని తెలిపారు. ఏఐ సహా అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు నొక్కి చెప్పారు. ట్యాక్స్ పేయర్లు జాగ్రత్తగా అన్ని ఆదాయాల వివరాలు వెల్లడించాలన్నారు.

## ఒక్క కారణంతో సెన్సెక్స్ 700 డౌన్..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇవాళ సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్ల వరకు కోల్పోయింది. దలాల్ స్ట్రీట్‌పై ప్రభావం చూపిన అంశాలను ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఈ వారాన్ని దేశీయ స్టాక్ మార్కెట్లో నష్టాలతో ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తొలిరోజు ట్రేడింగ్ అనుకూలంగా ఉంటుందని అంతా భావించినా ట్రంప్ రూపంలో పిడుగుపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ పాలసీ ప్రకటించిన క్రమంలో అది వివిధ దేశాల మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోయింది.

బడ్జెట్ రోజు శనివారం ట్రేడింగ్ సెషన్‌లో 77,506 వద్ద ముగిసిన సెన్సెక్స్ సోమవారం నాటి ట్రేడింగ్‌లో 77,064 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 76,756 కనిష్ఠ స్థాయని తాకింది. ఆ తర్వాత మధ్యాహ్నం 1.30 గంటల సమయం కాస్త కోలుకుని సెన్సెక్స్ 350 పాయింట్ల నష్టంతో 77 వేల 156 వద్ద ట్రేడింగ్ అవుతోంది. అలాగే నిఫ్టీ 50 ఇండెక్స్ 143 పాయింట్లు కోల్పోయి 23,338 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ బ్యాంక్స్ ఇండెక్స్ 0.59 శాతం నష్టపోగా నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1.27 శాతం నష్టపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో వాణిజ్య యుద్ధం తప్పదన్న సంకేతాలు వస్తున్నాయి. అది అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది. ఆసియా మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. జపాన్ నిక్కీ, కొరియా కోస్పీ 3 శాతానికిపైగా నష్టపోయాయి. మరోవైపు.. భారత రూపాయి మారకం విలువ తొలిసారి రూ.87 మార్క్ దాటింది. ట్రంప్ టారిఫ్ పాలసీతో డాలర్ బలపడడంతో రూపాయి విలువ పడిపోయింది. వీటితో పాటుగా విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను దేశీయ మార్కెట్ల నుంచి మళ్లిస్తుండడమూ ఒక కారణంగా తెలుస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, విప్రో, ఐచర్ మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు సగటున 2.50 శాతం లాభంతో కొనసాగుతున్నాయి. అయితే, లార్సెన్, ఓఎన్‌జీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, బీపీసీఎల్, కోల్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, వంటి ప్రధాన కంపెనీల షేర్లు 3 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

## దేశం గొప్పగా మారాలంటే.. భారం మోయాల్సిందే..

ముందునుంచీ చెప్పినట్టుగానే పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్ర దేశాలైన కెనడా, మెక్సికోలపై ఆయన భారీగా పన్నులు విధించారు. ఆ రెండు దేశాల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం.. చైనా నుంచి దిగుమతి అయ్యే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసి.. మరో వాణిజ్య యుద్ధానికి తెరతీశారు.



మరోసారి వాణిజ్య యుద్ధానికి డొనాల్డ్ ట్రంప్ తెరలేపడంతో అటు ప్రపంచ దేశాలతో పాటు అమెరికన్లు ఆందోళనకు గురవుతున్నారు. మిత్రదేశాలైన కెనడా, మెక్సికోతో పాటు చైనాలపై భారీగా దిగుమతి సుంకాలను విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ నిర్ణయం ప్రతీకార చర్యలకు కారణమవడంతోపాటు ధరలు కూడా పెరిగే ప్రమాదముందనే ఆందోళన నెలకుంది. ఈ నేపథ్యంలో స్పందించిన అమెరికా అధ్యక్షుడు.. దేశం గొప్పగా మారాలంటే.. దిగుమతి సుంకాల పెంపుదల భారం మోయాల్సిందేనని అమెరికన్లకు తేల్చిచెప్పారు. వాణిజ్య భాగస్వామ్య దేశాలపై సుంకాల పెంపుతో పౌరులు ఆర్థిక భారం మోయాల్సి రావచ్చన్నారు. అయితే, ఈ విషయంలో తప్పక ప్రతిఫలం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత దిగుమతి సుంకాల పెంపు తప్పదని ట్రంప్ స్పష్టం చేశారు. వాణిజ్య లోటు ఉన్న దేశాలపై సుంకాలు విధిస్తానని చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం పన్నులను విధిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. అమెరికన్లను రక్షించాల్సిన అవసరం ఉందన్న ట్రంప్.. అధ్యక్షుడిగా పౌరులందరికీ భద్రత కల్పించడం తన బాధ్యత అని తెలిపారు.

అక్రమ వలసదారులను, డ్రగ్స్‌ను దేశ సరిహద్దుల్లోకి రాకుండా తరమికొడతానని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చానని, దానికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు.

అటు, ట్రంప్ నిర్ణయంపై కెనడా, మెక్సీలు తీవ్రంగా స్పందించారు. ఆ దేశాలు ప్రతీకార చర్యలకు ఉపక్రమించాయి. ఇందులో భాగంగా 155 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన అగ్రరాజ్యం దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తునట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించారు. మెక్సికో సైతం అదే దారిలో వెళ్తోంది. తాము కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తామని ఆ దేశ అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ప్రకటించారు. దీంతో అమెరికన్లపై మరింత భారం పడొచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

మరోవైపు, అమెరికాపై వరల్డ్ ట్రేడ్ సెంటర్ (డబ్ల్యూటీవో)లో ఫిర్యాదు చేస్తామని చైనా ప్రకటించింది. అయితే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యతో అక్రమ వలసలు, ఫెంటానిల్ రవాణా కట్టడి అవకాశాలు ఏమేరకు ఉంటాయనే విషయం

అటుంచితే.. ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు మాత్రం అధికంగా ఉందని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇవి అమెరికా పౌరులను మరింత ఇబ్బందులకు గురిచేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే అన్నింటికి సిద్ధంగా ఉండాలని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.

## సీఈసీకి బీజేపీ ఆఫరిచ్చింది..



నిర్వహించబోతున్నారు. అయితే ప్రచార కార్యక్రమాలు నేటితోనే ముగిసిపోతుండగా.. ఆప్ అధినేత అర్విండ్ కేజ్రీవాల్ బీజేపీతో పాటు సీఈసీపై ఘాటు విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఏదో పదవి ఇస్తానని హామీ ఇచ్చిందని.. అందుకే ఆయన బీజేపీ చేసే గుండాయిజంపై నోరు మెదపకుండా, చర్యలు తీసుకోకుండా ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారంటూ ఆరోపించారు. మరో రెండు రోజుల్లోనే దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలన్నీ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. నేడే ప్రచార కార్యక్రమాలు ముగిసిపోతుండడంతో.. ఢిల్లీ వ్యాప్తంగా అన్ని పార్టీల వాళ్లు సభలు, ర్యాలీలు నిర్వహించుకుంటూ ఇతర పార్టీలపై దుమ్మెత్తి పోస్తున్నారు. అయితే తాజాగా ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్విండ్ కేజ్రీవాల్ షాకింగ్ కామెంట్లు చేశారు. బీజేపీ ఆఫర్లకు లొంగిన ప్రధాన ఎన్నికల కమిషనర్.. దేశ ప్రజాస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే నేటితో ప్రచార కార్యక్రమాలు ముగిసిపోతుండగా.. చివరి రోజు అన్ని పార్టీల నేతలు ప్రచారాలతో ఢిల్లీని హోరెత్తిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్విండ్ కేజ్రీవాల్ సైతం.. ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. కేవలం బీజేపీపైనే కాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై కూడా ఘాటు విమర్శలు చేశారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందు ఈసీ లొంగిపోవడం చూస్తుంటే స్వతంత్ర సంస్థ ఉనికి పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తుందంటూ కేజ్రీవాల్ అన్నారు. ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే ఉంటుందంటూ వివరించారు. రాష్ట్రపతి పదవినో, గవర్నర్ పదవినో కట్టబెడతానని చెప్పడం వల్లే ఆయన పదవులపై ఆశతో దేశ ప్రజస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ ఆరోపించారు.

ఇప్పటికైనా సీఈసీ రాజీవ్ కుమార్ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి.. ఎన్నికలను న్యాయబద్ధంగా నిర్వహించాలని కోరుతున్నానంటూ కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. మరో రెండు రోజుల్లోనే ఎన్నికలు ఉండనుండగా..

బేజీపీ గూండాలు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అనేక దాడులు చేస్తోందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంత జరుగుతున్నా ఢిల్లీ పోలీసులు సైతం చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.

# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..



ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి. ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖూణాూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్ఫరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి.పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్నైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి. చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..















శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవడానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. ఆలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది





చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.

పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.

# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయొద్దు










ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు. ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.

అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.

ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.

# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..









కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించదు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం. పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి. బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.

# ఫేర్‌వెల్ పార్టీ నుంచి ఆరుగురు టెన్త్ స్టూడెంట్స్ అదృశ్యం..

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నెమలిపురి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఆరుగురు పదో తరగతి విద్యార్థులు అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపింది. అయితే.. ఈ ఘటన విషయంలో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ ఆరుగురు విద్యార్థులు ఏపీలోని విజయవాడలో ఉన్నట్టు గుర్తించారు. దీంతో.. పోలీసులు హుటాహుటిన విజయవాడకు వెళ్లి ఆ ఆరుగురు పదో తరగతి విద్యార్థులను తీసుకొచ్చి.. వాళ్ల తల్లి దండ్రుల సమక్షంలోనే.. ఉపాధ్యాయులకు అప్పగించటంతో మిస్సింగ్ కేసు సుఖాంతమైంది.

స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్‌గా ఫేర్ వెల్ పార్టీ నిర్వహించారు. అందరూ హ్యాపీగా ఎంజాయ్ చేశారు. అయితే.. ఫేర్ వెల్ పార్టీ తర్వాత ఆరుగురు పదో తరగతి విద్యార్థులు కనిపించకుండా పోయింది. స్టూడెంట్స్ మిస్సింగ్ విషయం బయటికి తెలియటంతో.. సర్వత్రా కలకలం చెలరేగింది. కట్ చేస్తే.. ఆరుగురు విద్యార్థులు ఏపీలోని విజయవాడలో ప్రత్యక్షమయ్యారు. పోలీసులు వెంటనే అక్కడికి వెళ్లి.. ఆరుగురు స్టూడెంట్స్‌ని పాఠశాలకు క్షేమంగా తీసుకొచ్చారు. అసలు ఆ ఆరుగురు విద్యార్థులు అదృశ్యం కావటానికి అసలు కారణమేంటంటే..!

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంట సమీపంలోని నెమలిపురి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో.. పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా ఫేర్ వెల్ పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో విద్యార్థులంతా హ్యాపీగా ఎంజాయ్ చేస్తుంటే.. మరోవైపు ఆరుగురు విద్యార్థులు మాత్రం.. పార్టీకి మద్యం సేవించి వచ్చారు. అక్కడితో ఆగకుండా.. పార్టీలో కాస్త ఓవరాక్షన్ చేశారు. తోటి విద్యార్థులతో గొడవ పెట్టుకున్నారు. ఈ గొడవ విషయం ఉపాధ్యాయులకు తెలియటంతో.. ఆ ఆరుగురు విద్యార్థులను మందలించారు.

పార్టీలో అందరిముందు మందలించటంతో.. తీవ్ర మనస్థాపానికి గురైన ఆరుగురు విద్యార్థులు పాఠశాల నుంచి అదృశ్యమయ్యారు. ఈ ఘటనపై భయాందోళనకు గురైన గురుకుల సిబ్బంది వెంటనే స్థానిక పోలీసులకు, తల్లిదండ్రులకు విషయం తెలియజేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. దీంతో.. ఆ ఆరుగురు విద్యార్థులు విజయవాడకు వెళ్లినట్లు గుర్తించారు.

విద్యార్థుల ఆచూకీ గుర్తించిన పోలీసులు వెంటనే విజయవాడకు వెళ్లి.. ఆ ఆరుగురిని క్షేమంగా పాఠశాలకు తిరిగి తీసుకొచ్చారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి మానసిక పరిస్థితిని మెరుగురపగప పర్చే చర్యలు చేపట్టారు. విద్యార్థులను తిరిగి ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సంరక్షణలో అప్పగించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

పిల్లలు రక్షణ కోసం పాఠశాల యాజమాన్యం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# పార్టీని కొనేంత డబ్బు మా దగ్గర ఉంది



2028లో వచ్చేది బీసీల రాజ్యమేనని.. తెలంగాణకు చివరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని కాంగ్రెస్ ఎమ్మెల్యే తీన్మార్ మల్లన్న సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బీసీలే ఓనర్లనని.. తెల్లవారి సరికి బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు బీసీల వద్ద ఉందని అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాను రద్దు చేసి బీసీలకు సమాన అవకాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కావటం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం వ్యాఖ్యనించారు. ఆదివారం సాయంత్రం హనుమకొండ నిర్వహించిన 'బీసీ రాజకీయ యుద్ధభేరి' సభలో ఆయన పలు సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణకు బీసీలే ఓనర్లు అని.. బీసీల ఆర్థికంగా వెనకబడ్డారని అంటున్నారని అదేదీ నిజం కాదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు తమ (బీసీల) దగ్గర ఉందని అన్నారు. ఓసీ వర్గాల నుంచే ప్రస్తుతం 60మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, బీ ఫారం ఇవ్వని వారితో బీసీలకు ఇక యుద్ధమేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణలో EWS రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వాన్నే రద్దు చేయాల్సిన పరిస్థితి కల్పిస్తామన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. తెలంగాణలో బీసీలీ 47 శాతం ఉన్నారని చెప్పేందుకు 90 ఏండ్లు పట్టిందన్నారు. కులాల లెక్కలు చెప్తే సరిపోదని... ఆ స్థాయిలో రిజర్వేషన్లు కూడా కల్పించాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రద్దు చేసి బీసీలకు కూడా సమాన వాటా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2028 నుంచి తెలంగాణకు బీసీ వ్యక్తే ముఖ్యమంత్రిగా ఉంటాడని చెప్పారు. బీసీ వర్గాలు ప్రతి ఏడాదికి రూ.1.20 లక్షల కోట్లు రాష్ట్ర ఖజానాకు జమ చేస్తుంటే.. ప్రభుత్వం మాత్రం కేవలం రూ.9వేల కోట్లే కేటాయిస్తుందని ఫైరయ్యారు. రాబోయే అన్ని ఎన్నికల్లో బీసీలు పోటీ చేసి ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు.

సభలో పాల్గొని ప్రసంగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య.. బీసీ ఉద్యమం అంటే అల్లాటప్పా కాదని అన్నారు. బీసీల బతుకులు మార్చే మహా ఉద్యమమని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లోనూ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 50 ఏళ్లుగా బీసీ హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని.. ఆనాడు జగన్నాథ రావు, హన్మంత రావు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నప్పటికీ రాజకీయ కుట్రలతో తొక్కేశారన్నారు. బీసీలంతా తమ పోరాట పంథా మార్చుకొని.. తెలంగాణ కోసం కొట్లాడినట్లే రిజర్వేషన్ల కోసం కూడా పోరాడాలన్నారు. బీసీలంతా ఒక్కటే కులంగా కదలాలని పిలుపునిచ్చారు.

# ఉపఎన్నికల పోరుకు సిద్ధమవ్వండి..

**కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ మీద సోమవారం (ఫిబ్రవరి 03న) సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గతంలోనూ ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌తో కలిపి విచారణ జరుపుతామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది.**


తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య హాట్ హాట్‌గా విమర్శలు, ఆరోపణలు నడుస్తున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలంతా.. ఉపఎన్నికలకు సిద్ధం కావాలని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా పిలుపునిచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ.. కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. విచారణను ఈనెల 10వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తమ పార్టీ నాయకులు, కార్యక్రర్తలకు మరో కీలక పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలంతా ఉప ఎన్నికల పోరుకు సిద్ధం కావాలంటూ.. కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం (ఫిబ్రవరి 3న) కేటీఆర్ ట్వీట్ చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. "సుప్రీంకోర్టు గత తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది. ఫిరాయింపుదారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం సాధ్యమయ్యే పని కాదు." అంటూ కేటీఆర్ ట్వీట్‌లో చేశారు. అయితే.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో జంప్ అయిన ఎమ్మెల్యేల వ్యవహారంలో కేటీఆర్.. సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ మీద సోమవారం (ఫిబ్రవరి 03న) సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గతంలోనూ ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌తో కలిపి విచారణ జరుపుతామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది.

ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ కేటీఆర్ సుప్రీంకోర్టులో జనవరి 29వ తేదీన రిట్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోర్టును కోరారు.

మరోవైపు.. ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ మీద ఇప్పటికే విచారణ నడుస్తోంది. ఈ క్రమంలో.. కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌తో పాటు తాజాగా కేటీఆర్ వేసిన పిటిషన్‌ను కలిపి 10వ తేదీన విచారించనున్నట్లు సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఫిరాయింపుదారుల మీద వేటు ఖాయమని.. ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని గులాబీ కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునివ్వటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై 2 రోజుల క్రితం సుప్రీం కోర్టులో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అంటూ గట్టిగానే ప్రశ్నించింది.



స్పీకర్‌కు ఎంత సమయం కావాలో కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# అందరికీ తెలిసేలా కులగణన సర్వే వివరాలు..



ప్రభుత్వం చేపట్టిన కులగణనపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నేతలకు మంత్రి పొన్నం హితవు పలికారు. ఈ విమర్శలను బీసీలపై దాడిగానే పరిగణిస్తామన్నారు. బీసీల మేలు కోసం చేసే ప్రయత్నాలను అడ్డుకోవద్దని సూచించారు. కాస్ట్ సెన్సస్ డీటెయిల్స్ అందరికీ తెలిసేలా పబ్లిక్ డొమైన్‌లో పెట్టనున్నట్లు వెల్లడించారు. కులగణనపై సలహాలు, సూచనలు స్వీకరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

కులగణనపై సలహాలు, సూచనలు స్వీకరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన కులగణనపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. ఈ విమర్శలను బీసీలపై దాడిగానే చూస్తామని.. కొందరు సర్వేకు సహకరించలేదని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం నుంచి కల్వకుంట్ల కవిత ఒక్కరే వివరాలు ఇచ్చారన్నారు. కుల గణన సర్వే వివరాలు పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని తెలిపారు. కోడిగుడ్డుపై ఈకలు పీకిన చందంగా బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయంలో కొందరు నేతలు రాజకీయపరమైన దాడి చేయటం ఆపేయాలని హితవు పలికారు.

'అనుకున్న సమయంలోనే కులగణన పూర్తి చేసిన ప్రభుత్వ అధికారులను అభినందిస్తున్నా. కులగణనకు స్ఫూర్తినిచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ధన్యవాదాలు. ఈ విప్లవాత్మక మార్పును స్వాగతిస్తూ అన్ని జిల్లాల్లోని బలహీన వర్గాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మేధావులు కార్యక్రమాలు చేపట్టాలి. ఈ సర్వేను మంగళవారం కేబినెట్, ఆ తర్వాత అసెంబ్లీలో ఉంచుతాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా తూతూ మంత్రంగా సర్వేలు జరిపి ఆ లెక్కలు బీరువాలకే పరిమితం చేయడం లేదు. కులగణన సర్వే వివరాలు అందరికీ తెలిసేలా పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతాం.' అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

కులగణన సర్వేలో ఎక్కడైనా పొరపాట్లు జరిగాయని అనిపిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ విషయంలో ఎవైనా సలహాలు సూచనలు ఇస్తే ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందన్నారు.

ఇది పార్టీ పరంగా జరిగిన సర్వే కాదని.. ప్రభుత్వ పరంగా జరిగినదని స్పష్టంచేశారు. అధికారంలో ఉండగా బలహీనవర్గాలకు న్యాయం చేయని బీఆర్ఎస్ నేతలు.. ఏన్నో ఏళ్ల తర్వాత చేసిన కులగ గణనపై విమర్శలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బీసీల మేలు కోసం చేసే ప్రయత్నాలను ఎవరూ అడ్డుకోవద్దని మంత్రి పొన్నం సూచించారు. మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని కుల గణనపై అన్ని రాజకీయ పార్టీలు తమ స్టాండ్ ఏంటో తెలియచేయాలని కోరారు.

# చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్..

తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. త్వరలోనే అర్హులను గుర్తించి తొలుత సిరిసిల్ల జిల్లాలో పథకాన్ని అమలు చేయనున్నారు. పథకంలో భాగంగా ఒక యూనిట్ కింద రూ.8 లక్షల విలువైన 4 లూమ్స్ ఇవ్వనున్నారు. యూనిట్ విలువలో 50 శాతం సబ్సిడీ, 40 శాతం బ్యాంక్ లోన్, 10 శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని సమాచారం.

చేనేత కార్మికులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. కార్మికుల కోసం మరో సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. 'వర్కర్ టు ఓనర్' పథకం ద్వారా చేనేత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలను రెడీ చేస్తోంది. ఈ పథకం కింద, కార్మికులకు అత్యాధునిక పవర్ లూమ్ యూనిట్లను మంజూరు చేయనున్నారు.



**పథకంలో భాగంగా ఒక యూనిట్ కింద రూ.8 లక్షల విలువైన 4 లూమ్స్ ఇవ్వనున్నారు. యూనిట్ విలువలో 50 శాతం సబ్సిడీ, 40 శాతం బ్యాంక్ లోన్, 10 శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని సమాచారం.**

పథకం అమల్లో భాగంగా.. గతంలో నిర్మించిన వీవింగ్ షెడ్లలో పవర్ లూమ్స్ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా ఈ పథకాన్ని సిరిసిల్ల జిల్లాలో అమలు చేయనున్నట్లు తెలిసింది. జిల్లాలో అర్హులను గుర్తించి ఆధునిక పవర్ లూమ్స్ అప్పగించే ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు జౌళిశాఖ అధికారులు తెలిపారు.

ఈ పథకం కింద ప్రతి యూనిట్‌కు రూ. 8 లక్షల విలువైన నాలుగు పవర్ లూమ్స్ మంజూరు చేయనున్నారు. ఆ 8 లక్షల్లో 50 శాతం అంటే 4 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా అందించనుంది. మిగిలిన 40 మొత్తాన్ని బ్యాంకు లోన్లు మంజూరు చేయనుంది. లబ్ధిదారులు కేవలం 10 శాతం అంటే 80 వేలు చెల్లిస్తే సరిపోతుంది. తక్కువ రుణంతో బ్యాంకు రుణం మంజూరు కాగా.. దాన్ని విడతల వారీగా చెల్లించుకోవచ్చు. ఈ పథకం చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించనుందని అధికారులు తెలిపారు. వర్క్ టు ఓనర్ పథకం అమలయితే.. చేనేత రంగంలో కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపడే అవకాశముందని అంటున్నారు. ప్రస్తుతం కార్మికులుగా ఉన్న నేతన్నలు ఓనర్లుగా మారి ఆదాయం పెంచుకునే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

పైలట్ ప్రాజెక్టుగా ముందుగా.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. జిల్లాలో విజయవంతమైన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని విస్తరించేందుకు రేవంత్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ చర్య ద్వారా తెలంగాణ చేనేత రంగం మరింత పుంజుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# 100 మంది యువతులతో డేటింగ్.. రూ.333 కోట్లు టార్గెట్..

హైదరాబాద్ గచ్చిబౌలి ప్రిజం పబ్ కాల్పుల కేసు నిందితుడు బత్తుల ప్రభాకర్ గురించి విస్తుపోయే విషయాలు బయటకు వస్తున్నాయి. 17 ఏళ్ల వయస్సులో రూ.3 వేలతో దొంగతనాలు మ్మెదలు పెట్టిన ప్రభాకర్.. ఆ తర్వాత కొన్ని నెలల్లోనే లక్షలకు లక్షలు చోరీ చేశాడు. చోరీ డబ్బుతో లగ్జరీ లైఫ్ గడుపుతున్న ప్రభాకర్ 100 మంది అమ్మాయిలతో డేటింగ్, రూ.333 కోట్లు కొల్లగొట్టడం టార్గెట్‌గా పెట్టుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. హైదరాబాద్ గచ్చిబౌలి ప్రిజం పబ్‌లో రెండ్రోజుల క్రితం కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. మోస్ట్ వాంటెడ్ గజదొంగ బత్తుల ప్రభాకర్ అలియాస్ బిట్టూ పోలీసులపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఓ కానిస్టేబులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి వద్ద నుంచి మూడు తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బిహార్ నుంచి తుపాకులను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రభాకర్‌పై గతంలో ఎక్కడెక్కడ కేసులు ఉన్నాయన్న అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా, విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. చోరీల ద్వారా.. రూ.333 కోట్లు సంపాదించి ఆ తర్వాత నేరాలు మానేయాలని ప్రభాకర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. 100 మంది యువతులతోనూ డేటింగ్ చేయాలని అతడు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

బత్తుల ప్రభాకర్ స్వగ్రామం ఏపీలోని చిత్తూరు జిల్లా ఇరికిపెంట. 8వ తరగతితోనే చదువు మానేసిన ప్రభాకర్ 17 ఏళ్ల వయసులో దొంగతనాలు చేయటం ప్రారంభించా డు. రాహుల్ రెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, రాజు, హర్షవర్ధన్ రెడ్డి వంటి మారు పేర్లతో చోరీలు చేయటం ప్రారంభిచాడు. మ్మెదట రూ.3 వేలు దొగిలించిన ప్రభాకర్ తన లక్కీ నెంబర్‌గా మూడును ఎంచుకున్నాడు. ఆ తర్వాత ఒకే రోజు రూ.3 లక్షలు, కొన్ని నెలల వ్యవధిలోనే రూ. 33 లక్షలు చోరీ చేశాడు. చివరగా రూ.333 కోట్లు కొల్లగొట్టి చోరీలు మానేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాడు. డబ్బుతో పాటు 100 మంది యువతులతో డేటింగ్ చేయాలని కూడా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ మేరకు ఛాతీపై 3, 100 నెంబర్లను పచ్చబొట్లుగా పొడిపించుకున్నాడు.

అయితే డబ్బుతో పాటు ఓ వ్యక్తిపై ప్రతీకారం తీర్చుకునేందు కు బిహార్ నుంచి ప్రభాకర్ తుపాకులు కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. 2022లో విశాఖపట్నం జైలులో శిక్ష అనుభవిస్తున్న సమయంలో ఓ ఖైదీతో ప్రభాకర్‌కు గొడవ జరిగింది. జైలు నుంచి బయటకు వచ్చాక అతడిని చంపాలని టార్గెట్‌గా పెట్టు కున్నాడు. బిహార్ నుంచి దేశీయ తుపాకులను కొనుగోలు చేశాడు. ప్రతీకారం తీర్చుకునేందుకు కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో మకాం వేశాడు. నార్సింగ్‌లోని ఓ గెటెడ్ కమ్యూనిటీలో ప్రభాకర్ నివాసం ఉంటున్నాయి. ఒకే సమయంలో ఇద్దరికి మంచి అమ్మాయిలతో సహజీవనం చేస్తున్నాడు. స్నేహితుల పేర్లతో సెకండ్ హ్యాండ్ లగ్జరీ కార్లు కొనుగోలు చేయడమే కాకుండా నెలకో కారు మారుస్తూ విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆదివారం అతడు అద్దెకు ఉంటున్న ఇంట్లో సోదాలు జరిపిన పోలీసులు రూ.50 వేల విలువైన మద్యం, జిమ్ సెటప్ ఖరీదైన గాడ్జెట్‌లు గుర్తించా రు. 3 దేశీయంగా తయారు చేసిన తుపాకులు, 451 రౌండ్ల బుల్లెట్లు, ఇనుప కడ్డీలు, ఎలక్ట్రికల్ కట్టర్లు, దోపిడీ సాధనాలు, రూ.2.6 లక్షలు నగదు సీజ్ చేశారు. ప్రభాకర్ దొంగతనం చేయటానికి ముందు చాలా పక్కగా ప్లాన్ చేసుకుంటాడు. యూట్యూబ్ వీడియోల ఆధారంగా పోలీసులకు చిక్కకుండా దోపిడీలు చేసేవాడు. ఆధారాలు దొరక్కుండా ముఖానికి ముసుగు, చేతులకు గ్లౌజులు ధరించేవాడు. దొంగలించిన సొమ్మును స్నేహితుల అకౌంట్లలో జమచేసి వాడుకునేవాడు. ప్రభాకర్‌పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 80కి పైగా కేసులున్నాయి. తాజాగా కాల్పుల కేసులో పోలీసులు రిమాండ్‌కు తరలించారు. న్యాయస్థానం అతడికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.

# ఇక నుంచి ఆ సర్వీసులు నడవవు

హైదరాబాద్ ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు బ్యాడ్‌న్యూస్. ఇక నుంచి నగరంలో నైట్ రైడర్ సర్వీసులు అందుబాటులో ఉండవు. ఆ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. నగరంలో రాత్రివేళ ప్రయాణాలు సాగించే వారి కోసం 2022 మే ఆర్టీసీ అధికారులు ఈ సేవలను ప్రారంభించారు. అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో సర్వీసులను నడిపారు. ప్రయాణికులను రాత్రి 10.30నుంచి ఉదయం 4గంటల వరకు గమ్యస్థానాలకు చేర్చే విధంగా ప్రత్యేకంగా రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసి బస్సు సర్వీసులను నడిపించారు. పటాన్‌చెరు, చాంద్రాయణగుట్ట, చార్మినార్, అఫ్జల్‌గంజ్, సెంట్రల్ బస్‌స్టేషన్(సీబీఎస్), చార్మినార్, దిల్‌సుఖ్‌నగర్ మార్గాల్లో ప్రయాణికులకు రాత్రి వేళల్లో సేవలు అందించేలా సికింద్రాబాద్ - పటాన్‌చెరు, సికింద్రాబాద్ - సీబీఎస్, సీబీఎస్ - సికింద్రాబాద్, సికింద్రాబాద్ - చార్మినార్, చార్మినార్ - సికింద్రాబాద్ తదితర మార్గాల్లో ఈ బస్సులను నడిపించారు. రాత్రి వేళల్లో ప్రైవేటు క్యాబ్ సర్వీసులతో పోల్చితే తక్కువ ఛార్జీతో ప్రయాణం చేసే ఛాన్స్ ఉన్నా.. బస్సులకు సరైన ఆదరణ లేదు. లాస్ట్‌మైల్ కనెక్టివిటీలో సమస్యలు రావంటతో బస్సు సర్వీసులు నడపటం కష్టం మారింది. పెద్దగా ఆదాయం కూడా లేకపోవటంతో నైట్ రైడర్ సర్వీసులు సేవలను నిలిపివేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు ప్రకటించారు.

ఇక హైదరాబాద్ నగరంలో డే టైంలో బస్సులో తిరిగే వారి సంఖ్య పెరిగింది. మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వచ్చిన తర్వాత.. రద్దీ డబుల్ అయింది. గతంలో ప్రతి రోజూ 12 లక్షల మంది బస్సుల్లో ప్రయాణిస్తే ప్రస్తుతం ఆ సంఖ్య 24 నుంచి 28 లక్షలకు పెరిగింది. దీంతో కొత్త బస్సుల కొనుగోలుకు ఆర్టీసీ అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే కొన్న ఈవీ బస్సులను కొనుగోలు చేసి నడుపుతున్నారు. త్వరలోనే మరికొన్ని ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం పాత బస్సులు కొన్నిచోట్ల మ్మెరాయిస్తున్నాయి. వాటి వల్లే వచ్చే పొగ కారణంగా కాలుష్యం కూడా విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో వాటి స్థానంలోనూ కొత్త బస్సులు కొనుగోలు చేయాలని సర్కార్ యోచిస్తోంది.



## శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానము

**26-02-2025 బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలు**

26-02-2025 బుధవారం
ఉ॥ 5:00 లకు మహాన్యాపూర్వక రుద్రాభిషేకం,
కుంకుమార్చన, సహస్రనామావళి
ఉ॥ 8:00 లకు ధ్వజారోహణము
26-02-2025 బుధవారం
లింగోద్భవం తరువాత ఉమామహేశ్వర కళ్యాణోత్సవము
27-02-2025 గురువారం నందికోల కార్యక్రమము
28-02-2025 శుక్రవారం రథోత్సవము
01-03-2025 శనివారం శివదీక్ష స్వాముల దీక్ష విరమణ,
పూర్ణాహుతి, నాగవల్లి కార్యక్రమాలు జరుగును.




ఆలయ అభివృద్ధికి భారీగా విరాళాలు అందజేయండి
దేవస్థాన ప్రగతిలో భాగస్వాములు కండి....

కార్యనిర్వహణాధికారి
చంద్రుడు
ఉమామహేశ్వర దేవస్థానము, యాగంటి
నంద్యాల జిల్లా.



## దుర్గా భోగేశ్వరంలో మహాశివరాత్రి ఉత్సవాలు




**గడిగరేవుల గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానములో మహాశివరాత్రి సందర్భంగా జరిగే కార్యక్రమాలు**

26-02-2025 బుధవారం స్వాముల వారికి నంది వాహన సేవ, భేరి పూజ నిర్వహిస్తారు. లింగోద్భవకాలంలో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, పంచామృత అభిషేకాలు నిర్వహిస్తారు.

వృష శృంగ మహర్షి ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ దుర్గాభోగేశ్వర స్వాముల వారి కళ్యాణోత్సవము.

27-02-2025 గురువారం నంది వాహన సేవ
28-02-2025 శుక్రవారం రథోత్సవం
01-03-2025 శనివారం వసంతోత్సవాలతో శివరాత్రి మహోత్సవాలు ముగుస్తాయి.

స్వామిని దర్శించండి... ఆలయ అభివృద్ధికి విరాళాలు ఇవ్వండి

ఉత్సవ కమిటీ సభ్యులు


శ్యామ్‌సుందర్ శర్మ
ఆలయ ప్రధాన అర్చకులు

కార్యనిర్వహణాధికారి
రామానుజన్
శ్రీ దుర్గాభోగేశ్వర దేవస్థానము
గడిగరేవుల గ్రామం



## శ్రీ ఈశ్వర చెన్నకేశవ ఆంజనేయస్వామి దేవస్థానము

జూపాడు. 80 బన్నూరు గ్రామం, బంగ్లా మండలం, నంద్యాల జిల్లా.



**మహాశివరాత్రి ఉత్సవాలు**

లింగోద్భవ సమయంలో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము, అమ్మవారి కుంకుమార్చన అనంతరం స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించబడును.
మహాశివరాత్రి సందర్భంగా భక్తాదులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి, అమ్మ వార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరు.
ఆలయ ప్రగతికి భారీగా విరాళాలు ఇవ్వండి... స్వామి కృపకు పాత్రులుకండి

బి. ఉమామహేశ్వర శర్మ
ఆలయ ప్రధాన అర్చకులు

కార్తీక్
ఆలయ కార్యనిర్వహణాధికారి

దర్శించండి! "ఓం నమో బుగ్గరామేశ్వరాయనమః" తరించండి!!

## శ్రీ బుగ్గరామేశ్వర స్వామి క్షేత్రం

కాల్వబుగ్గ గ్రామము,
ఓర్వకల్లు మండలం, కర్నూలు జిల్లా.





**క్రోధి నామ సంవత్సర**

## మహా శివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వానము

**శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గరామేశ్వర స్వామి వార్ల కళ్యాణ, రథ, వసంతోత్సవములు**

| | |
|---|---|
| 25-02-2025 | మంగళవారం వరప్రణాణము (కాల్వ గ్రామము) నుండి రాత్రి 8:00 గం.లకు |
| 26-02-2025 | బుధవారం మహాశివరాత్రి పర్వదిన జాగరణ మరియు |
| | కళ్యాణోత్సవము తెల్లవారుఝామున గం. 4.25 లకు మకర లగ్నం (తెల్లవారితే గురువారము) |
| 27-02-2025 | గురువారం ఉదయం 10.00 గం.లకు సింహవాహన సేవ |
| | సాయంకాలం 5.00 గం.లకు నందివాహన సేవ ప్రభోత్సవము |
| 28-02-2025 | శుక్రవారం రథోత్సవం (సా.5.00 గం.లకు) |
| | వెంకట లక్ష్మీ దుర్గ నాట్యమండలి ఎ. కోటేశ్వర రావు, తెనాలి వారిచే |
| | గయోపాక్యానము వార్ సీను & దేవనర్తకి పూర్తి నాటకం |
| 01-03-2025 | శనివారం ఉదయం వసంతోత్సవము సాయంత్రం పారువేట |
| 02-03-2025 | ఆదివారం ఉత్సవమూర్తులు తిరుగు ప్రయాణము కాల్వ గ్రామమునకు |

స్వామి వారి సేవలో ..... గ్రామ పెద్దలు, భక్తులు

మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు : శ్రీకళ్ళే లక్ష్మినారాయణ శర్మ, ప్రధాన అర్చకులు | టి. మద్దిలేటి, కార్యనిర్వహణాధికారి మరియు దేవాలయ సిబ్బంది



## మంచి బాలుడిలా రోజూ స్కూలుకి(అసెంబ్లీ) రా

జగన్ రెడ్డికి టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు అసెంబ్లీలో జగన్ రెడ్డి లేకపోతే సందడే లేదు అసలు అసెంబ్లీలోనే అడుగుపెట్టనని మొదట చెప్పాడు..ఈ రోజు వచ్చాడు..ఇదంతా పిరికిపంద వ్యవహారం పులివెందుల పులి మాట మీద నిలబడతాడని మొదల బడాయిలకు పోయారు ఇప్పుడేమో 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే సభ్యత్వం పోతుందని భయపడ్డాడు ఉప ఎన్నిక వస్తే పులివెందులతో పాటు మొన్న వచ్చిన 11 సీట్లూ పోగొట్టుకుంటామని భయమొచ్చిందిఒక్క రోజు సంతకం చేసి మళ్లీ 60 రోజులు ఎగ్గొట్టొద్దు..మంచి బాలుడిలా రోజూ స్కూలుకి రా 18 సీట్లు వచ్చివుంటే ఆటోమేటిక్ గా ప్రతిపక్ష హోదా వచ్చేది. ఇప్పుడు జగన్ రెడ్డి కేవలం వైసీపీ ఫ్లోర్ లీడర్ మాత్రమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఎంత సమయం ఇస్తే, తనకు అంతే కావాలని పంతం పడతాడు చట్టాలకు అతీతంగా దురాశ పనికిరాదు

## ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట బందోబస్తు

పాగాలంకరణ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి పలు సూచనలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు, నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నందు జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రేపు జరగనున్న ముఖ్యమైన పాగాలంకరణ కార్యక్రమానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు.పాగాలంకరణలో రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, భక్తులు, ప్రజలు రానున్న సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రేక్షకులు కూర్చునే ప్రదేశాలను మరియు ప్రేక్షకులు వచ్చు ప్రదేశాలలో వెళ్ళు ప్రదేశాలలో ఎలాంటి తొక్కిసలాటకు, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారుభక్తులు కూర్చునేందుకుకు అన్ని సదుపాయాలు కల్పించాలి.అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గారుఅనంతరం స్వామి అమ్మవార్ల గజవాహన సేవలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ గారు. డిపిఆర్ఓ, నంద్యాల.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,